COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 20 ఫిబ్రవరి, 2021.

# మరోసారి మోసం చేస్తున్న బిజెపి

ప్రత్యేక హోదా మొదలుకొని విభజన హామీల వరకు ఏమాటనూ నిలబెట్టుకోకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ విషయంలోనూ మరోసారి మోసానికి తెగబడింది. కేంద్ర క్యాబినెట్ సబ్‌కమిటీ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నూరుశాతం ప్రయివేటీకరిస్తూ దానికి ముద్దుగా వ్యూహాత్మక అమ్మకం అని పేరుపెట్టింది. అలాగే స్టీలు భూముల బదలాయింపుపై పోస్కోతో ఒప్పందం జరిగినట్లు పార్లమెంటులోనే కేంద్ర మంత్రి ప్రకటించారు. దీనిపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహోద్రగ్గులు కావడంతో గుక్కతిప్పుకోలేని బిజెపి తామూ ప్రయివేటీకరణకు వ్యతిరేకమేనంటూ పల్లవి ఎత్తుకున్నది. ప్రజల్ని మభ్యపెట్టడానికి ఢిల్లీ చుట్టూ యాత్రలు చేసింది. అర్జీలు సమర్పించుకుంది. కానీ ఇప్పుడసలు నిర్ణయమే చేయలేదని రాష్ట్ర బిజెపి నాయకులు నాలుక తిరగేసి మాట్లాడుతున్నారు. ఇంతకన్నా పెద్ద మోసం ఇంకోటి లేదు. ఇప్పటి వరకు ప్రయివేటీకరణకు తామూ వ్యతిరేకమేనని ఢిల్లీ యాత్రలు సాగించిన బిజెపి రాష్ట్ర నాయకులు ఇప్పుడెందుకు మాటమార్చి మోసం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజల్లో ప్రజ్వరిల్లుతున్న ఆగ్రహాన్ని దారితప్పించడానికి దేవాలయాలపై దాడుల సమస్యను మరలా బయటకు తీసుకువస్తున్నది. ఇందులో కేంద్ర వైఫల్యాన్ని దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నది. మత విద్వేశాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య చీలికలు తేవాలనే బిజెపి కుట్రలను త్రిప్పి కొట్టాలని ప్రజానీకానికి సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

(పెనుమల్లి/మధు)
రాష్ట్ర కార్యదర్శి